


# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## వేడుకగా ఆత్మారామస్వామి వారి రధోత్సవం






**సంగం జూన్ 22 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీసీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆత్మారామస్వామి వారి రధోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మొదట అర్చకులు వేదగిరి సత్యనారాయణ చార్యులు, రాజ్‌కుమార్‌స్వామి, వేదగిరి భరత్‌కుమార్‌స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుణ్యాహవచనం, విశ్వేక్‌సేన పూజ, రథంగ హోమం, వాస్తుపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గుడి వద్ద నుండి రథం మొదట పడమటి వీధికి బయలు దేరింది. అనంతరం తూర్పువీధి, గాంధీబొమ్మ మీదుగా సాగింది. భక్తులు పెద్ద ఎత్తున గుమ్మడి కాయాలు ఉంచారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు పులగం వెంకటశేషారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారుడు మల్లారెడ్డి, కీర్తి శేషులు పులగం దయాకర్‌రెడ్డి జ్ఞాపకార్ధం పులగం వెంకట్రామిరెడ్డి , పులగం వెంకటకృష్ణారెడ్డి, మనిమాల మధుసూదన్‌రెడ్డి సన్స్ వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ప్రసాద్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, పులగం అరవిందకుమార్‌రెడ్డి, మనిమాల గోపిరెడ్డి తదితరులు పర్యవేక్షించారు. విచిత్ర వేషదారణ ప్రత్యేకంగా నిలిచింది

## ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు అర్బన్, జూన్22, ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ సోమవారం నుండి ఉదయం 10గంటల నుండి నెల్లూరు కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. అలాగే ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను మీకోసం వెబ్‌సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులందరూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజలందరూ తమ సమస్యలపై అర్జీలను అందజేసి ప్రజాసమస్యల పరిష్కార వేదిక సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.



## ముఖ్యమంత్రిని సన్మానించిన పోలంరెడ్డి



**కోవూరు, జూన్ 22 ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును శనివారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసు లురెడ్డి, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు కలిసి శాలువా తో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమ ను అంద జేశారు. ఈ సందర్భంగా నియోజకవ ర్గంకు సంబంధించిన పలు విష యాలను ఆయనకు తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**నెల్లూరు అర్బన్, జూన్22, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, మండల వైద్యాధికారులతో డయేరియా నియంత్రణ, సీజనల్ వ్యాధులు, పారిశుద్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో డయేరియా నియంత్రణపై జులై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో డయేరియా నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయా లని చెప్పారు. జిల్లాలో డయేరియా మరణాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీరు కలుషిత ప్రాంతాల్లో ప్రజలు నీటిని వినియోగించకుండా చర్యలు తీసుకోవాని అధికారులకు సూచించారు. జిల్లాలో 0నుండి 5సంవత్సరాల లోపు పిల్లలు డయేరియా మరణాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో త్రాగునీటి రక్షిత పథకాలను ప్రతి 15రోజులకు ఒకసారి శుభ్రపరచాలన్నారు. త్రాగునీటి ట్యాంకులు శుభ్రం చేసిన వెంటనే క్లోరినేషన్ చేయాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంబంధిత అధికారులు, నీటి నమూనాలు తీసి తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో నీటి ఓవర్ హెడ్ ట్యాంక్స్ మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు, త్రాగునీరు, ఆర్.ఓ ప్లాంట్స్‌ను తనిఖీ చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ విలువలు తెలిసిన వాడిని నా పై బురద చల్లొద్దు : ఆదాల

**రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల అధ్యక్షతన కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఎవరు భయపడొద్దు, నష్టం వచ్చినా కష్టం వచ్చినా నేను ఆదుకుంటాను ఇలాంటి సంస్కృతి నేనెప్పుడు చూడలేదు**



**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** కుటుంబ విలువలు తెలిసిన సంస్కారవంతుడిని మరొక కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం పరిస్థితి లేదని రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజల్లో సింపతి, సానుభూతి కోసమే ఇలాంటి అసత్య ప్రచారం నా పై చేస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబానికి ఇబ్బంది పెట్టే ఉంటే వారిపై కేసులు పెట్టాలని వారికి శిక్ష పడేలా చేయాలని దానికి మద్దతుగా నేను నిలబడతానని ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యేలు కాకాని గోవర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి వైసిపి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు నగర వైసిపి ఇంచార్జి మహమ్మద్ ఖలీల్, అహ్మద్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడిన నాయకులు అందరూ ఎవరు భయపడవద్దు, ఆందోళనపడవద్దు, రాష్ట్ర పార్టీ అధినాయకత్వం, జిల్లా పార్టీ నాయకత్వం అన్ని వేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటుందని సంయుక్తంగా సమిష్టిగా భరోసా కల్పించారు. తమ రాజకీయ జీవితంలో ప్రశాంతతకు స్నేహానికి మారుపేరైన నెల్లూరు జిల్లాలో ఇటువంటి హింసాత్మకమైన సంఘటనలు సంస్కృతి ఎన్నడూ చూడలేదని ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నాయకులందరూ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓటమి, విజయాలు, అనేటివి సర్వసాధారణమని కానీ 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా తీర్పును మనస్ఫూర్తిగా గౌరవించిందని ఈ సందర్భంగా ముఖ్య నాయకులు తెలిపారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుండి నేటి వరకు అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఇష్టమొచ్చినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరుల పై యద్దేచ్ఛగా దాడులు చేయడం ఆస్తులు ధ్వంసం చేయడం భయాందోళనకు గురి చేయడం వంటి దుర్మార్గపు హింసాత్మకమైన సంఘటనలకు పాల్పడడం నీచమైన సంస్కృతి అని ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నేతలందరు ముక్తకంఠంతో ఖండించారు. ఏదేమైనా కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు, అన్ని విధాల అండగా ఉండేందుకు, ఎటువంటి కష్టం ఇబ్బంది వచ్చినా ఏ సమయంలో అయినా అందరం అందుబాటులోకి రావడం జరుగుతుందని నాయకులు భరోసా కల్పించారు. రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక లీగల్ సెల్‌ను ఏర్పాటు చేసి ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ప్రైవేటు కేసులు వేసేందుకు సిద్ధమవుతున్నామని రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, యేసు నాయుడు, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మూలే విజయభాస్కర్ రెడ్డి, వైసిపి ఆయా డివిజన్ల ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్‌సిపి అభిమానులు పాల్గొన్నారు.

## 20 సంవత్సరాల తర్వాత విధ్వంసాలు మొదలయ్యాయి




**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో 20 సంవత్సరాల తర్వాత విధ్వంసం మొదలైందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలో టిడిపి మూకలు చేసిన విధ్వసంతో నష్టపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నెల్లూరు, మాగుంట లేఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులు సమావేశం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకులు మీద, కార్యకర్తల మీద, సానుభూతిపరుల మీద దాడులు ప్రారంభమయ్యాయి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సానుభూతిపరులపై తీవ్రమైనటువంటి దాడులను కొనసాగిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, ఆస్తులను హరిస్తూ అన్ని రకాల వాళ్లని మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టేటువంటి పరిస్థితులు దిగజారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి కోడూరు గ్రామంలో ఆక్వా రైతు కావలి రెడ్డి రంగారెడ్డికి సంబంధించినటువంటి దాదాపు 50 లక్షల రూపాయిల విలువచేసేటువంటి పనిముట్లను తగలబెట్టారన్నారు. పోలీసులకి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ కేసులో ఎటువంటి పురోగతి లేదన్నారు. నష్టపోయిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే బాధితుల మీద హ్యాత ప్రయత్నం కేసులు నమోదు చేస్తునటువంటి పరిస్థితి రాష్ట్రం మొత్తం నెలకొంది ఆయన అన్నారు. రైతులకు సంబంధించి దారుణంగా ఆస్తులను ధ్వంసం చేసి, వాళ్ళని ఆర్థికంగా నష్టపరచాలనేటువంటి ఆలోచనతో తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రైవేట్ ఆస్తులతో పాటు ప్రభుత్వం ఆస్తులను కూడా ఎక్కడ భద్రత లేకుండా పోయింది తెలిపారు. కోడూరు గ్రామ పంచాయితీకి సంబంధించినటువంటి ట్రాక్టర్ కూడా తగలబెట్టడం జరిగింది. రైతులకు సంబంధించినటువంటి ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను తగలబెట్టడంతో పాటు, ఆక్వాపరంట సాగు చేసుకునేటువంటి రైతుల పొలాల్లోకి వెళ్ళి విషం కలిపి రైతులకు నష్టం కలిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి సంస్కృతిని ఎన్నడూ ఎక్కడా చూసినటువంటి పరిస్థితి. వెంకటాచలం మండలంలో కంటేపల్లి గ్రామంలో వెంకటేశ్వర్లుకు సంబంధించిన రేకుల షెడ్డును ప్రైవేట్ వ్యక్తులు మిషన్ తీసుకొని వెళ్లి కూల్చడం. కుటీర పరిశ్రమగా ఇటుకల తయారీ అన్ని అనుమతులతో నిర్వహిస్తుంటే, అధికారుల ప్రమేయం లేకుండా, ప్రైవేటు వ్యక్తులు కూల్చడం దారుణం అన్నారు. ఒక వ్యక్తికి సంబంధించినటువంటి ఆస్తిని తొలగించేటువంటి హక్కు తెలుగుదేశం పార్టీ వారికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం నాయకులు ఒక దుష్ట సాంప్రదాయాన్ని తీసుకొచ్చేటువంటి పరిస్థితి. చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ప్రభుత్వం ఒక కొత్త విధానాన్ని కొత్త పోకడలను తీసుకొని వస్తుందన్నారు. నిన్ననే శాసనసభ్యులందరూ ప్రమాణస్వీకారం చేసి, ఈ రోజు చేపట్టినటువంటి ఘనకార్యాలు ఏమిటి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి వ్యక్తుల, నాయకుల, ఆస్తులతో పాటు, పార్టీకి సంబంధించిన ఆస్తులను నాశనం చేయడమేనని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని రాబోయే రోజుల్లో దీని పర్యవసానం అంతకుమించి ఉంటుందని ఆయన సూచించారు.

## ఎంపి వేమిరెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రుల ప్రత్యేక భేటీ




**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం :** ఎంపి వేమిరెడ్డితో పాటు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డితో పాటు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తాడేపల్లి లోని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో శనివారం ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. ఉమ్మడి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడెక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలన్న అంశాలపై చర్చించారు. జిల్లాలో ఇద్దరు రాష్ట్ర మంత్రులు ఉన్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధిలో వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## అమృత పథకం పైలాన్‌ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**కావలి జూన్ 22 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని గత యన్‌డిఎ ప్రభుత్వంలో నిర్మించిన పైలాన్ విధ్వంసంలో పాల్గొన్న వ్యక్తులను వెంటనే శిక్షించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ కోరారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కావలి డిఎస్పీ వెంకటరమణకు వినతపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడారు. కావలి మున్సిపాలిటి అభివృద్ధి కోసం గత ఎన్‌డిఎ ప్రభుత్వం అప్పటి కేంద్రమంత్రి ఎం.వెంకయ్య నాయుడు ఎంతో ప్రతిష్మాత్మకంగా అమృతపథకాన్ని కావలి పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం పక్కన నిర్మించడం జరిగిందని తెలియచేశారు. 2020 సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన అర్థరాత్రి వైసిపి నాయకుల సమక్షంలో పైలాన్‌ను ధ్వంసం చేయడం జరిగిందని తెలియచేశారు. అప్పటిలో కావలి పరిధిలోని 2వ పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అమృత పథకం పైలాన్‌ను కూల్చిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కావలి ఓ పత్రికా విలేకరి కె శ్రీనివాసులు సమక్షంలో ఈ పైలాన్ ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. కె శ్రీనివాసులును విచారిస్తే ఎవరెవరు ఈ పైలాన్ ధ్వంసంలో పాల్గొన్నారు అనే విష యం తెలుస్తుందని తెలియచేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్‌క్లబ్ నిర్మించా లని విధ్వంసం చేసిన మరుసటి రోజునే కొంతమంది వ్యక్తులచేత శం కుస్థాపన కూడా చేశారని తెలిపారు. ఆ నాటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, అప్పటి కావలి డిఎస్పీ దేవరకొండ ప్రసాద్, కావలి మున్సిపాలిటి కమీషనర్, మున్సిపాలిటి అధికారులు, స్థానిక వైసిపి నేతలు, నాయకులు ఈ ధ్వంసంలో పాల్గొన్నారని తెలియచే శారు. పైలాన్ విధ్వంసంలో పాల్గొన్న వ్యక్తులపై వెంటనే తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కురాకుల సవీంద్ర, ఉపాధ్యక్షులు కోడూరు మురళి కృష్ణ, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుట్టుబోయిన మాధవరావు, పట్టణ కార్యదర్శి సుందరిశెట్టి సూజి, తలకాయల శివకుమార్, గుడిపల్లి ప్రసన్నకుమార్, వెంకటరెడ్డి, దేవెళ్ల రాకేష్, ఏనమూరి సుబ్రహ్మణ్యం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలం కబ్జా



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** తమ పార్టీ అధికారంలోకి వచ్చింది.. తమను ఎవరు ఏమీ చేయలేరంటూ అధికార పార్టీకి చెందిన ఒక చోటా నేత పంచాయతీకి సంబంధించిన కాలువ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపాడు. ప్రస్తుతం ఉండేది తమ ప్రభుత్వమని, తాము చెప్పిందే ఇష్టారాజ్యమంటూ ఆ నేత దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని అక్రమ కట్టడాలకు తెర తీశాడు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఇది ప్రభుత్వ స్థలమని, కాలువను ఆక్రమించి ఏ విధంగా కడతారని ప్రశ్నిస్తే.. ప్రస్తుతం తమ పార్టీ అధికారంలో ఉందని, తాము ఆక్రమించుకుని నిర్మిస్తామని గట్టిగా చెప్పడం గమనార్హం. ఈ ప్రాంతంలో అనేకమంది ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని ఇల్లు కట్టారని, ముందు వాటిని తొలగించి రావాలని ఈ నేత చెప్పడం అహంకారానికి నిదర్శనంగా మారింది. గతంలో కూడా ఈ అధికార పార్టీ చోటా నేత ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలకు తెర తీస్తే ఈ ప్రాంత వాసులు కొంతమంది స్పందనకు తెలియజేశారు. వెంటనే విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆ నిర్మాణం జరగకుండా అప్పట్లో ఆపి వేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఇప్పుడు తమను ఏం చేస్తారనే ధీమాతో ఈ నేత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలకు చర్యలు తీసుకోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రానున్నది వర్షాకాలం , ఈ కాలువలో ఉన్న ఈ అక్రమ కట్టడాన్ని తీయకపోతే అనేక ఇబ్బందులు పడతామంటూ ఈ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# శ్రీఅచ్యుత స్వామి పరిణయం.... పరమానందం



కలువాయి జూన్ 22 ప్రభాతవార్త : శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ అచ్యుత స్వామి వారి పరిణయం చూసి తరించిన భక్తులు పరమానందంతో పరవశించారు. మండలంలోని కుల్లూరు గ్రామంలో కొలువైవున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ అచ్యుతస్వామి దేవస్దానం నందు ఈ నెల 18 నుండి 24 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలలో విశేష కార్యక్రమాలతో పాటు హోమ పూజా కార్యక్రమాలను వేదపండితులు ఆగమ సిద్దాంతం ప్రకారం ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్దానంనకు అనుసందానమైన శ్రీదేవి,భూదేవి సమేత అచ్యుతస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉభయ దేవేరులతో కళ్యాణ మహోత్సవాన్ని వేదిపండితులు కన్నుల పండుగగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం ఆలయం నందు నిత్య హోమ పూజా కార్యక్రమాలు అదే విధంగా కళ్యాణ మహోత్సవంలో ఉభయకర్తలైన మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతులు ఇంటి వద్ద నుండి సాంప్రదాయ బద్దంగా మేల తాళాలతో కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి సన్నిధికి వేడుకగా భక్తి శ్రద్దలతో తీసుకొని వచ్చారు.కళ్యాణ మహోత్సవాన్ని పండితులు నిర్వహిస్తు స్వామి వారి కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు.అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందించి మద్యహ్నాం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.సాయింత్రం గజవాహనంపై స్వామి అమ్మవార్లను విశేష అలంకరణలో గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# గొలగమూడికి జనసేన పాదయాత్ర



మనుబోలు, జూన్ 22, ప్రభాతవార్త : రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందని విజయోత్సవం జరుపుకుంటున్నట్లు జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం మనుబోలులో కేక్ కట్ చేశారు. అంబేద్కర్ నగర్‌కు వెళ్లి అంబేద్కర్ బొమ్మకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, రావుల అంకయ్య, ,చంద్రశేఖర్‌రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు నినాదాలు ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గొలగమూడికి వెళ్లే విజయోత్సవ కార్యక్రమానికి శనివారం పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. అలాగే శనివారం ఉదయం రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఫొటోను పోలీసు స్టేషన్, మండల ప్రజాపరిషత్, తహశీల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మానుగుంట సుధాకర్‌రెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, పి.హరి, పుట్టా మస్తాన్, జనసేన నాయకులు పవన్, జాకీర్, ఖాదర్‌వలి, సురేష్, ఉదయ్, శ్రీనివాసులు, మహేష్, కోటి, మల్లి, గురవయ్య, రవి, ప్రసాద్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ శనివారం ఆదాయం రూ.11.4లక్షలు



వలేటివారిపాలెం జూన్ 22, ప్రభాతవార్త : మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు.తద్వారా సా ్వమివారికి రూ.11,40,170లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచా ర్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,000లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.30,520లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.57,750లు,వాహనపూజల వలన రూ.6,480లు, ప్రత్యేకదర్శనం రూ.3,61,100లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,140లు,రూముల అద్దెలు రూ.30,120లు,కవర్లు అమ్మకం వలన రూ.6,900లు,అన్నదానం నిమిత్తం రూ.4,17,425లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,15,735లు, విరాళాలు వలన రూ.5,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ డీసీ కె.బి శ్రీనివాసరావు భక్తుల దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# గోనుపల్లి జడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



రాపూరు,జూన్22ప్రభాతవార్త : మండలంలోని గోనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు విద్యాకానుక యూనీఫామ్‌ను పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయడు నాగేంద్ర కుమార్ ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి పలితాలను సాధించి,పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత స్దాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధినీ,విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎట్టకేలకు గూడూరు రోడ్డులో గుంటలకు మోక్షం



రాపూరు,జూన్22ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,వెంకటగిరి ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ భాద్యతలు చేపట్టడంతో రాపూరు..గూడూరు రోడ్డులోని గుంటలకుమోక్షం లభించింది. ఎన్నో సంవత్సరాలుగా ఈ దారిలో రోడ్డుపై పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం అనుభవిస్తూ వచ్చారు. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం,ముఖ్యమంత్రిగానారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ రోడ్డుకుమరమత్తు పనులు ప్రారంభమైనాయి.రాపూరు మండల టిడిపి నేత నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి గుంతలు పడినఈ రోడ్డుకు మరమత్తులు చేస్తున్నారు. దీంతో ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే రోడ్డు పనులు చేసేలా చేస్తున్న రాష్ట అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుతున్నారు.

# సోమిరెడ్డి పోరాటం.. సిప్టు ఆపరేటర్‌కు మళ్లీ ఉద్యోగం



మనుబోలు, జూన్ 22, ప్రభాతవార్త : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోరాటం, కృషి వల్ల రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంతో ఎట్టకేలకు సిప్ట్ ఆపరేటర్ చిట్టేటి భానుచందర్‌కి ఉద్యోగం లభించింది. దీనికి సంబంధించిన పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి. 2023 అక్టోబర్ నెలలో మండలంలోని వీరంపల్లి సబ్ స్టేషన్‌లో కాంట్రాక్టు బేసిక్‌లో పని చేస్తున్న చిట్టేటి భానుచందర్‌ను ఆ గ్రామ వైసీపీ నాయకుడు మాటలు విని అప్పటి రాష్ట్ర వ్యవసాయ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిర్ధాక్షినంగా తొలగించడం ఈ వ్యవహారం పెద్ద దుమారం రేపింది. 2023 అక్టోబర్ నెలలో సిప్ట్ ఆపరేటర్ చిట్టేటి భానుచందర్‌ను ఉద్యోగం చేసి ఏపీ ట్రాన్స్‌కో అధికారులు తొలగించారు. దీంతో సిప్ట్ ఆపరేటర్ తనకు జరిగిన అన్యాయంపై సబ్ స్టేషన్ ముందు 2023 అక్టోబర్ 18వ తేదీ నిరసన ధర్నాకు తన కుటుంబ సభ్యులతో కూర్చున్నాడు. సుమారు పది రోజల పాటు చిట్టేటి భానుచందర్ దీక్ష ప్రారంభించాడు. అతని నిరసన దీక్ష నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సంచలనం రేపింది. ఆ గ్రామ టీడీపీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రంగంలోకి దిగాడు. నేరుగా సబ్ స్టేషన్‌కు చేరుకుని దీక్ష చేస్తున్న భానుచందర్ శిబిరంలో సోమిరెడ్డి ఆయన అనుచరులు, పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. అంతే కాకుండా ఏపీ ట్రాన్స్‌కో జిల్లా ఎస్సీతో సోమిరెడ్డి గట్టిగా మాట్లాడాడు. అదే సమయంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నిలదీశారు. ఒక గిరిజన ఉద్యోగిని తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వ్యవహారం జిల్లా స్థాయిలో అప్పట్లో సంచలనం కలిగించింది. అదే సమయంలో నెల్లూరులో కూడా భానుచందర్ ఎస్‌ఈ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. జనసేన సర్వేపల్లి ఇన్‌ఛార్జీ సురేష్‌నాయుడు, ఆ పార్టీ కార్యకర్తలు కూడా భానుచందర్‌కు మద్దతు ప్రకటించారు. ఎస్‌ఈ కార్యాలయం ముట్టడి చేసిన నాయకులపైన ఏపీ ట్రాన్స్‌కో కేసులు బనాయించి భానుచందర్ వ్యవహారం పెద్ద దుమారం రేపింది. ఆనాడే చంద్రమోహన్‌రెడ్డి నాలుగు నెలలు ఆగితే తమ తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని భానుచందర్‌కు ధైర్యం చెప్పారు. ఈ ప్రయత్నం ఫలించింది. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడం, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో గెలవడం తెలిసిన విషయమే. తాను భానుచందర్ కోసం చేసిన పోరాటం గుర్తు పెట్టుకుని జిల్లా ఏపీ ట్రాన్స్‌కో ఎస్‌ఈతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. శుక్రవారం హుటాహుటీన ఏపీ ట్రాన్స్‌కో ఎస్‌ఈ భానుచందర్‌ను అదే వీరంపల్లి సిప్ట్ ఆ ప రే ట ర్ గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. ఉత్తర్వులు అందుకున్న సిప్ట్ ఆపరేటర్ భానుచందర్ వీరంపల్లి సబ్ స్టేషన్‌లో ఉద్యోగంలో చేరడం విశేషం. ఆ గ్రామ టీడీపీ నాయకుడు పొటేళ్ల ప్రసాద్ భానుచందర్‌కు అండగా నిలవడం, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒక గిరిజనుడికి ఉద్యోగం వచ్చే దాక పోరాటం చేయం చాలా గొప్ప విషయం అని ఆ గ్రామ ప్రజలు చంద్రమోహన్‌రెడ్డిని అభినందనలతో ముంచెత్తారు. తన ఉద్యోగం ఇప్పించిన చంద్రమోహన్‌రెడ్డికి తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని సిప్ట్ ఆపరేటర్ భానుచందర్ తెలిపాడు.














## తిమ్మారెడ్డిపాలెంలో తెదేపా జోష్



వలేటివారిపాలెం జూన్ 22, ప్రభాతవార్త : లింగసముద్రం మండలంలోని తిమ్మారెడ్డిపాలెం వైసీపీకి గత కొన్నేళ్లుగా వైసీపీకి కంచుకోట.ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెదేపా అభ్యర్ది ఇంటూరి నాగేశ్వరరావుగా కందుకూరు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో స్దానిక తెదేపా నేతలు జోష్ పెంచారు. ఇందులో బాగంగా తిమ్మారెడ్డిపాలెంలో తెదేపా కార్యకర్తలు శనివారం మాలకొండకు పాదయాత్ర నిర్వహించారు. తమనేత ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శుభసూచకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.స్వామివారికి మొక్కుబడి తీర్చుకున్నారు.

## విద్యుత్‌శాఖామంత్రిని కలిసిన ఇంటూరి



వలేటివారిపాలెం జూన్ 22, ప్రభాతవార్త : రాష్ట్రవిద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ విద్యుత్ సమస్యల పరిష్కారమార్గంలో బాగంగా ముందుచూపుతో ఆయన మంత్రిని కలవడం గమనార్హమని మండలపార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం అన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో మోడల్ స్కూలు



వలేటివారిపాలెం జూన్ 22, ప్రభాతవార్త : చుండి మోడల్‌స్కూలు విద్యాభ్యాసానికి అనువైన మంచి ఆహ్లాదకర వాతారణంలో ఏర్పాటుచేసినట్లు ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరన్ తెలిపారు.6నుంచి ఇంటర్‌మీడియట్‌వరకు ఇక్కడ విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. జిల్లా అధికారుల ప్రత్యేక పర్యవేక్షణలో విద్యాభ్యాసం చేస్తున్నట్లు చెప్పారు.గ్రామీణప్రాంతంలో అధునాతనమైన భవనాలు,సుశిక్షితులైన ఉపాధ్యాయులతో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో ప్రత్యేక శ్రద్దతో ఇంగ్లీషుమీడియంలో విద్యాభోధన జరుగుతుందని ఆయన వివరించారు.ఇందులోబాగంగానే తమ విద్యార్దులు నియోజకవర్గం మండల స్దాయిలో ఉత్తమ పలితాలు సాధిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్నట్లు ఆయన వివరించారు. శనివారం ఆయన ఆహారపదార్దాలను పరిశీలించారు. విద్యార్దులకు షౌష్టికాహారం నిమిత్తం రాగిజావతోపాటు శుచిశుభ్రతతోకూడిన నాణ్యమైన బలవర్దకమైన ఆహారాన్ని అందిస్తున్నామని ఆయన వివరించారు.ఈ మేరకు ఆయన ఆయా పదార్దాల నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విద్యార్దులకు వారి తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నేతలచే రోగులకు పండ్లు, రొట్టేలు పంపిణీ



రాపూరు,జూన్22ప్రభాతవార్త : వెంకటగిరి నియోజకవర్గం శాసనసభ్యునిగా కురుగొండ్ల రామకృష్ణ మూడవ సారి ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా శనివారం రాపూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు,పండ్లు,రొట్టేలు పంపిణీ చేశారు. మండల టిడిపి ఆద్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని రోగులకు,అవుట్ పేషంట్లకు రొట్టేలు,బిస్కెట్‌లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు,మండల ఉపాధ్యక్షుడు ఎస్.డి. ఖాజామోహీద్దిన్,మండల కోఆప్షన్ సయ్యద్,నాయకులు ఆరీఫ్,పాపయ్య, మహేష్, గౌస్ బాషా, లతీఫ్,హరికృష్ణా రెడ్డి,రమణమ్మ, తదితరులున్నారు.

## అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం అందజేస్తున్నారని, తల్లిదండ్రులు తమ కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బడి బాట ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారులు ఉన్నారు.

## హిందూ సాంప్రదాయాన్ని ఇంటింటికీ చేరవేద్దాం!!



కలిగిరి, జూన్22, ప్రభాతవార్త:భారత దేశ మహోన్నత సాంప్రదాయాలలో ప్రథమమైనది హిందూ సాంప్రదాయమని అలాంటి హిందూ సాంప్రదాయాన్ని ప్రతి ఇంటికీ చేరవేద్దామని సమరత సేవా ప్రతినిధులు తెలిపారు. శనివారం సమరత సేవాసంస్థ ఆధ్వర్యంలో కలిగిరిలోని శ్రీ శిరిడీసాయిబిల్డింగ్ కళాశాల ఆవరణలో ఇంటింటి ధర్మప్రచార కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహిందూ సాంప్రదాయాలను ప్రతి కుటుంబం తెలుసుకోవాలని, హిందూసంస్కృతి సాంప్రదాయ ఆచార వ్యవహారాలను ప్రతి హిందూ కుటుంబం అలవరచుకోవాలన్నారు.ఈ పద్ధతి మన భారత దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలు సైతం పాటిస్తున్నాయన్నారు.ఇంటింటికీ ధర్మ ప్రచార కార్యక్రమం16వ విడత ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి, కొండాపురం, జలదంకి, వింజమూరు మండలాల సబ్‌డివిజన్ లో నిర్వహించడానికి సమరత సేవా ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ బాస్కర్,జిల్లా సహమహిళా కన్వీనర్ అంజమ్మ,కలిగిరి, కొండాపురం, వింజమూరు, జలదంకి మండల కన్వీనర్లు,దేవాదాయ అర్చకులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త – వైద్యం :** 33 కెవి, 11 కెవి లైన్లలో పెట్రోలింగ్ పూర్తి చేసి మరమ్మత్తులను ముందస్తుగా చేయాలని జిల్లా సూపరింటెండెంట్ పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ ఆదేశించారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్‌లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ విజయన్ మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాతో పాటు ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణమే వాటి పరిష్కారంలో చొరవ చూపడంటూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ వృధాపై దృష్టి సారించి అరికట్టేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్‌ఫర్మర్ ఫీజులు మార్చడం, కాలిపోయిన ట్రాన్స్‌ఫర్మర్‌లను మార్చడం వంటి వాటికి తక్షణం అధికారులు, సిబ్బంది స్పందించాలన్నారు. డిసి లిస్ట్ పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డిసి లిస్ట్ గడువులోగా పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయానికి పంపిణి యెడల వారికి షోకాజ్ నోటీసులు జారి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని మీరు బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుంది, సంస్థకు మంచిపేరు వస్తుందని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను స్వయంగా రెవెన్యూ కార్యాలయంలో కానీ డిజిటల్ పేమెంట్, ఎస్పిడిసిఎల్, ఫోన్ పే, గూగూల్ పే) ద్వారా కానీ చెల్లించాలని మీరు మా ఉద్యోగస్తుల దగ్గర ఇవ్వకూడదని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్రులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ పుట్టిన రోజు వేడుకలు



**గుడ్లూరు, జూన్ 22, ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని గుడ్లూరులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన, మెగా అభిమానులు నిర్వహించారు. తొలుత పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కరరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు వెంకటరావు సూచనల మేరకు గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో స్థానిక ఉపాధ్యాయులు పర్మిషన్‌తో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు పాత్ర కీలకమన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా అడ్వాన్స్‌గా వాతావరణ కాలుష్యం నివారించే చెట్లు నాటే కార్యక్రమం చేయడం అందికి ఆచరణీయమని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టే ప్రతి ఒక్క మెగా అభిమానులకు అభినందనీయమని కితాబిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌మోహన్‌రావు, గుడ్లూరు మండల చిరంజీవి యువత అధ్యక్షులు మూలగిరి శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వరరావు, వల్లెపు మురళి, కాపులూరి వెంకటేశ్వర్లు, వేదగిరి ప్రసాద్, గుడ్లూరు మండల జనసేన నాయకులు అన్నంగి చలపతి అనిమిశెట్టి మాధవరావు, బైరవరపు రాజశేఖర్, కేసారపు లక్ష్మణ్, గోచిపాతల విజయ్‌కుమార్, కొట్టే వెంకయ్య, కంతా హజరత్తయ్య, ఇన్నమూరి ప్రమీల, సుధాకర్, ఎయిర్టెల్ చిన్నా, గుత్తి మల్లిఖార్జున, మురహరిశెట్టి సుబ్బారావు, కొండాపురం మండలం నేకునాంపేట గ్రామ జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాసులు, పాలంకి మనోహర్, బొట్లపాటి తిరుమల వాసు, ఇండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్టు షాపులు

**ఉలవపాడు, జూన్ 22, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో పలుచోట్ల బెల్టు షాపుల నిర్వాహకులు రాత్రి మరియు పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు జోరుగా నిర్వహిస్తున్నాఉ. బెల్టు షాపు నిర్వాహకులకు రాత్రి మరియు పగలు మద్యం అమ్మకాలు నిర్వహించే అంతస్థాయిలో వారికి వారికి మద్యం ఎక్కడి నుంచి లభిస్తుందన్న ఆలోచనలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. దీని వెనుక ప్రభుత్వం మద్యం షాప్‌లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగుల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. బెల్టు షాపు నిర్వాహకులు చీఫ్ లిక్కర్ 130 నుండి రూ.150 రూపాయలు కొనుగోలు చేసి సుమారు అర్ధరాత్రులు మరియు పట్టపగలు రూ.200 నుండి రూ.250లకు అమ్మి భారీ స్థాయిలో సొమ్ము చేసుకుంటున్నారు. అప్పటికి సబ్ అధికారులు పలుమార్లు మరియు పలు చోట్ల దాడులు నిర్వహించి కొందరిపై కేసులు నమోదు చేసి గాని బెల్టు షాపులు నిర్వాహకులు మాత్రం పూర్తి స్థాయిలో నియంత్రించలేకపోతున్నారు. మహిళల ఆవేదన సంపాదించే కాస్తంత అయితే భర్త అప్పు చేసి మరి పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టానుసారంగా తాగుడికి బానిసైనట్లు ఈ బెల్టు షాపులు ఉండటం వల్ల కదా పగలు, రాత్రులు అడ్డు ఆపు లేకుండా మద్యం సేవించేది అని వాపోతున్నారు. బెల్టు షాపుల నిర్వాహకుల నుండి ముడుపులు ముట్టు తినడంతో అల్లే కదా ఇష్టానుసారంగా రాత్రి, పగలు తేడా లేకుండా అమ్మకాలు నిర్వహిస్తున్నారు. వీరిని అరికట్టాలని మహిళలు తీవ్ర ఆవేదన చేస్తున్నారు.

## ఫోరం సభ్యులు వైద్యశాలలు, పాఠశాలలను పరిశీలించాలి



**కావలిరూరల్ జూన్ 22 ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైడ్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు వైద్యశాలలు, పాఠశాలలను పరిశీలించి రోగులకు, విద్యార్థులకు సరైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని రాష్ట్ర జాయింట్ సెక్రటరి నగళ్ల ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైడ్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బెల్లంకొండ మమూల అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుదారి తిరుపాలు ఆదేశాల మేరకు శనివారం కావలిలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరి నగళ్ల ఉదయ్‌కుమార్ మాట్లాడారు. ఫోరం సభ్యులు వైద్యశాలలు, పాఠశాలలను పరిశీలించాలని కోరారు. రోగులు సరైన వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియచేశారు. ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు త్రాగునీటివసతి కల్పించాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు చేయూతనిచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మహిళ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మమూల మాట్లాడారు. రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు వైద్యశాలలను పరిశీలిస్తామని వినియోగదారులకు అందవలసిన సేవలలో లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు విద్య తదితర విషయాలపై పరిశీలన చేస్తామని తెలిపారు. సేవలలో లోపాలుంటే సేవానిర్లక్ష్యం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కన్వీనర్ బుజ్జయ్య మాట్లాడారు. వినియోగదారులు భద్రత మా ధ్యేయం అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఫోరం సభ్యులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలు పూర్తయిన అనంతరం సమస్యలపై రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి వివరిస్తామని తెలియచేశారు. కావలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడారు. హోటల్స్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన ఆహారాపదార్థాలను అందివ్వాలని కోరారు. వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని సూచించారు. డివిజన్ అసిస్టెంట్ సెక్రటరి అవినాష్ మాట్లాడారు. వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కలిగిరి మండల అధ్యక్షులు మధుసూధనరావు మాట్లాడారు. వినియోగదారులు తమ సమస్యలపై ఫోరం సభ్యులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫోరం సభ్యులు ఎప్పుడూ వినియోగదారులకు అందుబాటులో ఉంటారని తెలియచేశారు. ఈ సమావేశంలో ఫోరం ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు, కావలి డివిజన్ ఛైర్మన్ నజీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మహిళ ప్రెసిడెంట్ రోహిణి, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలి



**కొడవలలూరు జూన్ 22 ప్రభాతవార్త :** 6 నుండి 14 వయసు ఉన్న పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలి అని కావలి ఉపవిద్యాశాఖాధికారి అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య పెంచే లక్ష్యంతో " నేను బడికి పోతా " అనే కార్యక్రమాన్ని కొడవలూరు మండలం, మండల విద్యాధికారి కార్యాలయం నందు శనివారం మండల విద్యాదికారి వసంత కువఇయారి నిర్వహించారు. ఈ కార్యక్రమాని కావలి ఉపవిద్యాశాఖాధికారి రఘురామయ్య పాల్గొన్నారు. ఈ సంలదర్భంగా వారు మాట్లాడుతూ 6నుండి 14 సంవత్సరాల పిల్లలను తప్పని సరిగా బడిలో చేర్చడం మరియు బడికి పోతూ అగిపోయి ఉన్న పిల్లలను, బడికి పంపిచడంమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల13వ తేది నుండి జూలై 12వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు." నేను బడికి పోతా " అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండస్థాయి కమిటీలు మరియు గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి ఉన్నాం అని అన్నారు. ఈ కమీటీనిలు ద్వారా పిల్లలను అదిక సంఖ్యాలో బడికి పంపిచే దిశగా పిని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ మండల విద్యాశాఖాదికారి అంకయ్య, కొడవలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు: రవీంద్రకుమార్, శ్రీనివాసులురెడ్డి, రేఖారాణి, ప్రభాకర్, పుష్పాంజలి, ఖాదర్‌బాషా, సూర్యబాబు, హేమలత మరియు సిఆర్‌ఎంటీఎస్: పెంచలరావు, దయాకర్, శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.యడవల్లిలో ఉచిత వైద్యశిబిరం



**ఆత్మకూరు,జూన్22,ప్రభాతవార్త :** మండలంలోని చెర్లో యడవల్లి గ్రామంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక హైస్కూల్లో నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ మాదమాల ప్రమీల సుమారు 150మంది రోగులను పరిశీలించి వారికి తగిన పరిక్షలు నిర్వహించి మందులను అందజేశారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు మూడు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015నుండి ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి వైద్యశిబిరం నిర్వహిస్తున్నారన్నారు. దీనికి సరిపడా మందులను ఆలంబన ఫౌండేషన్ ఇండియా వారు అందజేశారు. కామిరెడ్డి అశోక్, అల్లంపాటి ధనుంజయరెడ్డి, పిడుగుమోహన్, కోలా హజరత్తయ్య, బిఎస్‌ఆర్ హాస్పెటల్ స్టాఫ్ పెంచలయ్య సహాయ సహకారాలు అందించారు. ఈ ఈశిబిరంలో సచివాలయ సిబ్బంది మాధురి ప్రతిమ, సుప్రజ, రషీద్, ఉష పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కేతా విజయభాస్కర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బుక్కాపురంలో ఏరువాక



**వింజమూరు,జూన్22,ప్రభాతవార్త :** వింజమూరు మండలం బుక్కాపురంలో ఏరువాక పున్నమి సందర్భంగా పిసిసి సభ్యులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి వింజమూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మద్దిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిలు ఎద్దులను పూజించి రైతులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు ఉదయంతో లోకానికి వెలుగునిస్తాడని, రైతు ఏరువాకతో ప్రజల ఆకలి తీరుస్తాడన్నారు. అలాంటి రైతులకు చేతులెత్తి నమస్కరించి సకాలంలో వర్షాలు కురిసి ప్రకృతి అనుకూలించి రైతుకు భగవంతుని దయ తో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కలిగి మంచి లాభాలు పొందాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఇటీవల పూర్వ ప్రాథమిక విద్యార్థి దశను పూర్తి చేసుకున్న చిన్నారులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న తల్లుల సమక్షంలో నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1వ తరగతిలో చేర్చేందుకు అవసరమైన సర్టిఫికేట్లను చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌ఎంటీ విష్ణుప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్త శారద, మహిళా పోలీసులు, తదితరులు ఉన్నారు.

## దొడ్డంరెడ్డి పరామర్శలు



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని తూర్పు అరుంధతివాడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు జి. చింటూ తండ్రి బంగారయ్య శనివారం అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు ఆయన భౌతిక దేహానికి జిల్లా వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం. రవి, ఎం. చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, అంజన్‌రావు, హరి, చక్రి, శ్రీనివాసులు ఉన్నారు.

## నేను బడికి పోతా ర్యాలీ



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీహరి ఆధ్వర్యంలో నేను బడికి పోతా బడి బాట కార్యక్రమం సందర్భంగా కోవూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బలవర్ధకమైన మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నామని, విద్యాకానుక ద్వారా విద్యార్థులకు కావాల్సిన విద్యాపరమైన వస్తువులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, మంచి ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులు కూడా తమ పాఠశాలలో ఉన్నారని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## నేను బడికి వస్తా చిల్డ్రన్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం



**ఉలవపాడు, జూన్ 22, ప్రభాతవార్త :**పాఠశాల విద్యార్థులతో నేను బడికి వస్తా చిల్డ్రన్ ఎన్‌రోల్‌మెంట్ ఫ్రోగ్రాం అనే కార్యక్రమం ఉలవపాడు మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎంవీవీ ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారి పీవీ రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల బృందం పీడీ ఓగుబోయిన శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరేడు గ్రామంలో ప్రజలలో చైతన్యం కలిగించడం, బడికి రాని విద్యార్థులను మరలా బడిలో చేర్పించడం అనే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. చాలా మంది విద్యార్థులు పాఠశాలకు రాకుండా ఉండటం చేత ఎన్నో విద్యా అవకాశాలు కోల్పోతారని మంచి విద్య ఉన్నట్లయితే ఉద్యోగ అవకాశాలు పొందటంతో పాటు సమాజంలో ఉన్నతంగా మనగలుగుతారని ఎంఈఓ పీవీ రమణయ్య తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల్లో అనేక రకాల మౌలిక వసతులు ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు చదువుకోవడానికి ఉండవు అని తెలిపారు. విద్యార్థికి నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందుతుందని విద్యా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవచ్చని ఉప విద్యాశాఖాధికారి ప్రసాదరావు అన్నారు.

## గిరిజన విద్యార్థులకు విద్యయే ఉజ్వల భవిష్యత్తు




**కావలిరూరల్ జూన్ 22 ప్రభాతవార్త :** గిరిజన విద్యార్థులకు విధ్యయే ఉజ్వల భవిష్యత్తు అని కావలి పట్టణ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్‌సుధాకర్ తెలిపారు. మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య నేతృత్వంలో సామాజిక వేత్త యం.మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో దుత్తలూరు మండలం వెంకటంపేట గిరిజన యానాది పిల్లలను శనివారం కావలి పట్టణం గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామ్‌సుధాకర్ మాట్లాడారు. సమాజంలో నిరుపేదలైన గిరిజన యనాది కాలనీలోని బాలురను చేర్పించడం ఎంతో అభినందనీయమని కనకయ్యను, మలాకొండారెడ్డిని అభినందించారు. విద్యకు, వారి భవిష్యత్తుకు గురుకుల పాఠశాల ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. గిరిజన నేత జయంపు కనకయ్య మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో కొండాపురం, దుత్తలూరు, వింజమూరు మండలాల గ్రామాల నుండి తల్లిదండ్రులకు గురుకుల పాఠశాలలపై అవగాహన కల్పించి చిన్నారులను కావలి బాలికల మరియు బాలుర గురుకుల పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలియచేశారు. తల్లిదండ్రులు వారి పేదరికాన్ని నిర్మూలించడానికి గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపడానికి వారి భవిష్యత్తును మార్చడానికి విద్యయే ఉజ్వల భవిష్యత్తు అని తెలియచేశారు. తల్లిదండ్రులు, స్థానిక ప్రతినిధులు, పౌరసంస్థ ప్రతినిధులు గిరిజన కాలనీలోని బడిమానేసి తిరుగుతున్న చిన్నారులను పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## దాడి చేయడం హేయం



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం :** ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామంలో లైన్ మెన్ సురేంద్రపై జరిగిన దాడి చేయడం హేయమైన చర్యని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ అన్నారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్‌లో ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కొరుటూరు గ్రామానికి వెళ్లి లైన్ మెన్‌ను పరామర్శించడం జరిగిందని విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తారని ప్రభుత్వ ఉద్యోగుల పై దాడి చట్టరిత్యా నేరమని జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చర్యలు జరిగితే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగస్తులు ఎవరు అభద్రత భావానికి లోను కావద్దని విద్యుత్ సంస్థ మీ వెన్నంటే ఉంటుందని తెలిపారు. పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని తెలియజేశారు.

## విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం :** నగరంలోని 33/11 డైకస్ రోడ్డు సబ్ స్టేషన్ నందు 11 కెవి కలెక్టరేట్ ఫీడర్ 33/11 కెవి వైఎంసిఏ సబ్ స్టేషన్ నందు 11 కెవి జడ్పి ఫీడర్ల నందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా వాహబ్ పేట, ఆచారి వీధి, కలెక్టరేట్, మధ్యపతి వారి వీధి తదితర ప్రాంతాలలో ఆదివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేసారు. నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సాగరంలో బట్టేపాడు బావిని పరిశీలించిన డిపిఒ,సిఇఒ



**అనంతసాగరం,జూన్22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గుంట బజార్‌కాలనీలో బట్టేపాడు బావిని శనివారం డిపిఒ సుస్మితారెడ్డి, సిఇఒ రామానాయుడులు పరిశీలించారు. ఈసందర్భంగా గుంతబజార్‌లో ప్రజలు ఇటీవల వాంతులు, విరేచనాలతో బాధపడుతూ అనంతసాగరం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యపరిక్షలు చేయించుకున్నారు. శనివారం పిహెచ్‌సిలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి విషయాన్ని వివరించారు. దాంతో కలెక్టర్ స్పందించి డిపిఒ, జడ్పీ సిఇఒలను అనంతసాగరం గ్రామానికి వెళ్ళిపరిశీలించమన్నారని, బావిని పరిశీలించిన మండల అధికారులు గ్రామ కార్యదర్శులకు సూచనలు జారీచేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ తాజ్‌మస్రూర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ గిరీష్‌కు ప్రశంసా పత్రం



**అనంతసాగరం,జూన్22,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో సమర్ధవదంతంగా విధులు నిర్వహించినందుకు అనంతసాగరం మండల డిప్యూటీ తహసిల్దార్ గిరీష్‌కు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆత్మకూరులో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, డిప్యూటీ తహసిల్దార్ గిరీష్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు డిప్యూటీ తహసిల్దార్ గిరీష్‌ను అభినందించారు.

## జిఒ నెంబర్ 117ను రద్దు చేయాలి - యుటిఎఫ్



వింజమూరు,జూన్22,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం విద్యావ్యవస్థకు గొడ్డలి పెట్టుగా ఉన్న జిఒ నెంబరు 117ను రద్దు చేసి గతంలో ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ జి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి యుటిఎఫ్ సభ్యత్వాన్ని నమోదు చేస్తున్నా మన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడేలా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను ఉన్నత ప్రయోజకులుగా దీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వర్లు, ఎం. రామాంజనేయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాలేపాటిని పరామర్శించిన కావలి తెలుగు మహిళలు



**కావలిరూరల్ జూన్ 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టి రాష్ట్ర ఉపాధ్యక్షులు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు ఇటీవల అస్వస్థతకు గురై చెన్నయ్ అపోలో వైద్యశాలలో చికిత్స పొంది నెల్లూరులోని తన స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా మాలేపాటికి మహాశక్తిగా నిలుస్తున్నటువంటి కావలి పట్టణ మహిళానాయకురాళ్లు శనివారం ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్యపరిస్థితులను తెలుసుకుని ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందచేయడం జరిగింది. మాలేపాటి సుబ్బానాయుడు త్వరగా కోలుకుని ప్రజక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవచేయాలని తెలుగు మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి యస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్విని తదితర మహిళానేతలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆత్మీయ సమావేశం




**సైదాపురం, జూన్ 22, ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం నుండి మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కురుగొండ్ల రామకృష్ణ మొదటి సారిగా సైదాపురం మండలానికి ఆదివారం వస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్‌చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం నాయకులతో, కార్యకర్తలతో, మీడియా మిత్రులతో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సమావేశానికి సంబందించి జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, దిలీప్ చౌదరి కోరారు.

## ధరల పర్యవేక్షణ కమిటీతో జేసీ సమావేశం



**నెల్లూరు అర్బన్,జూన్22,ప్రభాతవార్త :** జిల్లాలో ఉల్లిపాయలు,టమోటాల ధరలు పెరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ వారి చాంబర్‌లో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఎండ వేడిమి ప్రభావంతో టమోటాలు,ఉల్లిపాయలతో పాటు ఇతర కూరగాయలు దిగుబడులు గణనీయంగా తగ్గాయని,దీంతో ధరలు పెరగాయని,ప్రతి ఎటా ఇదే పరిస్థితి నెలకొంటుందని అధికారులు జేసీకి వివరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టమోటాలు,ఉల్లిపాయలను సేకరించి రైతుబజార్ల ద్వారా ఎలాంటి లాభనష్టాలు లేకుండా వినియోగదారులకు విక్రయించాలన్నారు.మార్కెటింగ్,పౌరసరఫరాలు, తూనీకల కొలతలు,ఉద్యాన,వ్యవసాయశాఖల అధికారులతో ఏర్పాటైన విజిలెన్స్ కమిటీ ద్వారా వ్యాపారస్తుల దుకాణాలు,గోదాముల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలన్నారు.ఎవరైనా అవసరానికి మించి ఎక్కువ స్టాకు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్‌శాఖ ఏడీ అనితకుమారి,జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి,ఎపిఎంఐసి పిడి శ్రీనివాసులు,జిల్లా పౌరసరఫరాలు అధికారి వెంకటరమణ,తూనీకల కొలతల డిసి ఇసాక్,రైతు బజారు అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నేత "నూనె" చేయూత



**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త-విద్య :** నగరంలో అగ్ని ప్రమాదం సంబవించటం విచాకరమని, బాధితులకు తమ పార్టీ సరవున అన్నీ విదాల సహాయ సహకారాలు అందిసా్తమని జనసేన జిల్లా నేత నూనె మల్లిఖార్జున యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం నగరంలోని స్థానిక బర్మషాల్‌గుంటలో అగ్రి ప్రమాద ప్రాంతాన్ని ఆయన సందర్శించిన భాదితులను పరామర్శించారు. అనంతరం ఘనటలో నిరా శ్రయులైన వారికి ఒక్కో కుటుంబానికి అవరసమైన నిత్యావసర సరుకులైన పప్పు,చింతపండు, బియ్యం, నూనె, కూరగాయలు, తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్‌డిఏ భాగస్వామమైన జనసేన పార్టీ బాధితలకు అండగా ఉంటుందన్నారు.ఈ సంగటన తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పనవ్‌కళ్యాణ్ దిగ్రా భ్రాంతికి లోనయ్యారన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులు, ప్రమాదాలు భవిష్యత్‌లో చోటు చేసుకోకుండా ఉండేందుకు అధికారులు అన్నీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పార్టీ నాయకులు శ్రీరాం, నాగరత్నం, వై.రవికుమార్, మేకల ప్రసాద్ యాదవ్, గుర్రం కిషోర్‌బాబు, హసీనా, మహేష్, గోపాల్, జిమ్‌విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో నృసింహునికి వైభవంగా జేష్టాభిషేకం



**పెంచలకోన(రాపూరు),జూన్23ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం జేష్టాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లకు పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో జేష్టాభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలమూర్తికిఅభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి,అమ్మవార్ల కళ్యాణం వేదపండితులు,వేదమంత్రోచ్చరణల మధ్యశాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి వార్లకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తునభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కె.విజయ సాగర్ బాబు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## కలువాయిలో టిడిపి ఆత్మీయ సమావేశం



**కలువాయి జూన్ 22 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో ఉమామహేశ్వరీ కళ్యాణ మండపం నందు శనివారం పార్టీ మండల కన్వీనరగోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు ఆద్వర్యంలో మండస్థాయి నాయకులతో ఆత్మీయసమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పార్టీ మండల ఇన్‌చార్జి మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మండలంలో పార్టీ గెలుపుకు కృషి చేసిన అందర్ని ఆయన అభినందించారు.రాబోవు రోజులలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆద్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టునున్నట్లు వారు తెలిపారు.మండలంలోని పంచాయితీ స్థాయిలో ప్రతి నాయకుడితో ఆయా గ్రామాలపై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిపై శాసనసభ్యుల దృష్టికి తీసుకొని వెళతామని ఈ సందర్భంగా మోహన్‌రావు వెంకటేశ్వర్లునాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్త గడ్డం కిషోర్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యాక్షులు చల్లా శ్రీనివాసులురెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్యయాదవ్,నాయకులు వేణుగోపాల్‌రెడ్డి,హరిబోయిన సుందరయ్యయాదవ్,జగదల్‌నాయుడు, బిజెపి ,జనసేన నాయకులు దండు పెంచలయ్య,పెరమకొండ మనుహర్, మండలస్థాయినాయకులు పాల్గొన్నారు.

## తుది నిర్ణయం ఎమ్మెల్యేలదే




**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త వైద్యం :** జిల్లాలో ఏ నియోజకవర్గంలో అయినా తుది నిర్ణయం ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలు గానీ ఇతరులు కలగజేసుకోకూడదని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. శనివారం ఎమ్మెల్యేలతో విజయవాడలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివృద్ధే ధ్యేయంగా కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అధికారుల బదిలీల విషయంలో కూడా పక్కా ప్రణాళికతో నిర్ణయాలు తీసుకోవాలని అందరూ భావించారు. అదే విధంగా ఏదైతే గత ప్రభుత్వంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరిగిన ఇల్లీగల్ క్వార్జ్ తవ్వకాలపై సిఐడి ఎంక్వయిరీ జరిపించాలని అందరూ నిర్ణయించారు. ఇదే విధంగా ప్రతి నెల ఒక్కొక్క ఎమ్మెల్యే ఇంట్లో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపి అందరూ కలిసి సమావేశం జరిపి నిర్ణయాలు తీసుకోవాలని కలసికట్టుగా ప్రయాణం చేయాలని నిర్ణయించారు.

## కావలి శ్రీ చైతన్య యన్‌యస్‌యస్ విద్యార్థులకు అభినందనలు



**కావలిరూరల్ జూన్ 22 ప్రభాతవార్త :** కర్ణాటక బెంగుళూరు సిటి యూనివర్సిటిలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సమైక్య సిబిరంలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలోని యన్‌యస్‌యస్ వాలెంటీర్లు జి.దీక్షిత మరియు ఎం. ఆకాంక్షలు పాల్గొన్న సందర్భంగా కళాశాల కరస్పాండెంటెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ వాలెంటీర్లను అభినందించి మాట్లాడారు. జాతీయ సమైక్య శిబిరంలో మా కళాశాల విద్యార్థులు ఎంతో ప్రతిభను కనప ర్చారని శిబిరంలో నిర్వహించిన అన్ని సేవాకార్యక్రమాలలోనూ, సాం స్కృతిక కార్యక్రమాల పోటీలలోను ముందున్నారని తెలియచేశారు. కళాశాల డైరక్టర్ పి.జానకిరాం మాట్లాడారు. యన్‌యస్‌యస్ మహిళ వాలెంటీర్లు పలురకాల యన్‌యస్‌యస్ కార్యక్రమాలలో పాల్గొని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని తెలిపారు. కళాశాల అకడమిక్ ప్రిన్సిపల్ పివి.రావు మాట్లాడారు. చదువుతోపాటు ఇలాంటి సామాజిక సేవాకార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితులలో అవసరమైన కార్యక్రమాలను చేసే వాటిలో మా యన్‌యస్‌యస్ విద్యార్థులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యన్ఎఎసి ప్రిన్సిపల్ యం.రవికాంత్, యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి.సాయితేజ మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని దీక్షిత, ఆకాంక్షలను పుష్పగుచ్ఛంతో అభినందించడం జరిగింది.

## గజవాహనంపైన ఆత్మారామస్వామి వారు




**సంగం జూన్ 22 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీసీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు కళ్యాణం అనంతరం భక్తులకు గజవా హనంపైన భక్తులకు దర్శనమిచ్చారు .భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా కొండూరు ప్రభాకర్‌రెడ్డి, దొడ్ల బాస్కర్‌రెడ్డి కుటుంబసభ్యులు, పెళ్ళ కూరు వెంకురెడ్డి, మనుమడు శ్రీకర్‌రెడ్డి, కలిచేటి వేణుగోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి మస్తా న్‌రెడ్డి సన్స్ వ్యవహారించారు. పూజా కార్యక్ర మాలను ఆలయ అర్చకులు వేదగిరి సత్య నారాయణచార్యులు, భరత్‌కుమార్, రాజ్‌కుమార్‌స్వామి నిర్వహించారు. కార్య క్రమాలను ఆలయ ఇఒ ప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం పౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఆత్మారామస్వామి కళ్యాణం



**సంగం జూన్ 22 ప్రభాతవార్త:** ముత్యాల తలంబ్రాలు మంగళవా యిద్యాల నడుమ శ్రీసీతా లక్ష్మణ సమేతుడైన ఆత్మారామస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. అర్చకులు వేదమం త్రోచ్చరణ నడుమ స్వామి వా రి కళ్యాణం నిర్వహిం చారు.స్వామి వారిని సుగంద పుష్పాలతో అలంక రించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ము త్యాల తలంబ్రాలు ప్రసాద ంగా అం దజ శారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా కొం డూరు ప్రభాకర్‌రెడ్డి, దొడ్ల బాస్కర్‌రెడ్డి కుటుం బసభ్యులు, పెళ్ళకూరు వెంకురెడ్డి, మనుమడు శ్రీక ర్‌రెడ్డి, కలిచేటి వేణుగోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి మసా న్‌రెడ్డి సన్స్ వ్యవహారించారు. పూజా కార్యక్ర మాలను ఆలయ అర్చకులు వేదగిరి సత్య నారాయణచార్యులు, భరత్‌కుమాం ,రాజ్‌కు మార్‌స్వామి నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.